# వాస్తవం డెయిలీ. కామ్

గురువారం 30.04.2026

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# ఆహ్వానం అందితే ఊరుకుడే?

ఆహ్వాన పత్రిక అందితే చాలు.ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ వాహనాల్లో డాబు దర్పం చూపెడుతూ వేడుకలకు హాజరవుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నట్లుగా సామాజిక మాధ్యమాల్లో తెగ ప్రచారం చేసుకుంటున్నారు.అసలు ప్రైవేటు కార్యక్రమాలకు ప్రభుత్వ వాహనాలను వినియోగించవచ్చా? ప్రజాధనం దుర్వినియోగం చేయవచ్చా? అనే సందేహం పలువురిలో ఉంది.

- బయట తిట్టుకునుడు వేడుకల్లో కౌగిలించుకునుడు
- వేదికల మీద బండ బూతులు వేడుకల్లో ఇకిలింతలు
- ఎవరినైనా తిడుతాం..ఎవరితోనైనా కలుస్తాం
- మేం చేస్తే రైట్..రైట్..అనుచరులకు మాత్రం పరిమితులు
- అనుమతి లేకుండా మంత్రొొచ్చినా ముఖం చూపించొద్దు
- ఫొటోలకు ఫోజులిచ్చారా ఇక అంతే
- దగ్గరకు రావొద్దంటున్న ఎమ్మెల్యేలు
- అట్టహాసంగా నేతల ఇంటి వేడుకలు
- కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్న వైనం
- నిరాడంబరంగా ఉండాల్సిన నేతలే దర్పం చూపెడితే ఎలా?
- ఎన్నికల అఫిడవిట్‌లో స్వంత కారు కూడా లేదంటారు
- ఇంటి వేడుకలకు కోట్లాది రూపాయల దుబారా
- ప్రత్యర్థి పార్టీ నేత బారసాల వేడుకకు సీఎం హాజరయ్యే తీరిక
- స్వంత పార్టీ కార్యకర్తలకు మాటే బంగారమాయే
- పక్క రాష్ట్రనేతల వివాహాలకు హాజరయ్యే తీరిక
- ఆర్టీసీ సమ్మెలో ఊపిరితీసుకున్న డ్రైవర్ కుటుంబానికి దక్కని ఓదార్పు
- ఇదీ నేటి మన రాజకీయ నేతల తీరు..
- అన్ని పార్టీల నేతలది అదే తోవ

నిరాడంబరంగా చేసుకోవాల్సిన వివాహాది శుభకార్యాలు అత్యంత అట్టహాసంగా జరుపుకుంటున్న ఒరవడి ఇటీవల బాగా పెరిగింది.ముఖ్యంగా సినీ తారలు,రాజకీయ నేతలు తమ ఇంటి వేడుకలను కోట్లాది రూపాయలను ఖర్చుచేసి అత్యంత వైభవంగా నిర్వహిస్తూ ఔరా అనేలా చేస్తున్నారు.ఒకరిని మించి మరొకరు పెండ్లి వేడుకలు,నిశ్చితార్థాలు,ముందస్తు పెళ్లివేడుకలు, వివాహానంతర విందులు ఇలా చెప్పుకుంటూపోతే ఏదో ఒకటి తమ దర్పం చూపించుకునే ట్రెండ్ బాగా ముదిరింది.ఇదంతా వ్యక్తిగత వ్యవహారమే కావచ్చు.వారికి ఇష్టం వచ్చిన రీతిలో నిర్వహించుకునే స్వేచ్ఛ ఉంటుంది.దాన్ని కూడా కాదనలేం.కానీ నలుగురికి ఆదర్శంగా ఉండాల్సిన రాజకీయ నేతలు,సినీతారలు శుభకార్యాల పేరిట కోట్లాది రూపాయలను దుబారా చేయడం ఏంటనే ప్రశ్నలు వస్తున్నాయి.



8

## కవిత పోటీ చేస్తే డిపాజిట్ వస్తుందా?

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



9

## ముంబైపై సన్‌రైజర్స్ భారీ విజయం

### హెడ్, క్లాసెన్ మెరుపులు

### రికెల్టన్ శతకం వృథా

సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి దుమ్మురేపింది. సొంతగడ్డలోనే కాదు.. ప్రత్యర్థి జట్లు వారి హోంగ్రౌండ్స్‌లో తమకు తిరుగులేదని మళ్లీ నిరూపించింది.



9

## అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ భవనాల నిర్మాణం

### ఎన్నికలు ఎప్పుడొొచ్చినా హస్తానిదే అధికారం

### పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, మంత్రి సీతక్క



**నిజామాబాద్ , ఏప్రిల్ 29 :** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీకి సొంత భవనాలు నిర్మించేందుకు కార్యాచరణ రూపొందించామని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం నిజామాబాద్ నగరంలో భూమి పూజకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ భవన నిర్మాణం పూర్తయ్యాక రాహుల్‌గాంధీ ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్‌లో కులమతాలు లేవన్నారు. ప్రధానమంత్రి పదవి అందివచ్చినా సోనియా, రాహుల్ స్వీకరించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ త్యాగాలకు చిరునామా అన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తమ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ కేవలం 4-10 సీట్లకు పరిమితం అవుతుందన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు సాధిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆశల పల్లకిలో కాలం వెళ్లదీస్తున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాదిన్నరలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్‌అలీ, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, నగర మేయర్ ఉమారాణి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇక సర్కారు మెట్రో

**హైదరాబాద్ :** ఇప్పటివరకు ఎల్ అండ్ టీ ఆధీనంలో ఉన్న హైదరాబాద్ మెట్రో రైలును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. మెట్రో ఫేజ్-1ను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) ద్వారా స్వాధీనం చేసుకోవాలని సర్కారు గతంలోనే నిర్ణయించింది. ఈ మేరకు ఎల్ అండ్ టీతో కొద్దిరోజులుగా సంప్రదింపులు జరుపుతోంది. ఈ క్రమంలోనే బుధవారం సచివాలయంలో హెచ్ఎంఆర్ఎల్ చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, మెట్రో ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, ఎల్ అండ్ టీ, ఎల్‌టీఎంఆర్‌హెచ్ఎల్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఎల్ అండ్ టీ, ఎల్‌టీఎంఆర్‌హెచ్ఎల్ లిమిటెడ్ సంస్థలతో షేర్ల కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్నారు.

## టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

- తెలంగాణ పదో తరగతి ఫలితాల విడుదల
- సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10% ఉత్తీర్ణత
- తెలుగు మీడియం విద్యార్థుల్లో 89.14% ఉత్తీర్ణత
- ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86% ఉత్తీర్ణత
- ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71% ఉత్తీర్ణత
- ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30% ఉత్తీర్ణత
- హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23% ఉత్తీర్ణత







**హైదరాబాద్, ఏప్రిల్ 29:** తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు.

## తెలంగాణలో ఉద్యోగులకు రూ.1000 కోట్ల బకాయిల విడుదల



**హైదరాబాద్, ఏప్రిల్ 29:** తెలంగాణలో ఉద్యోగుల బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. బుధవారం ఆర్థికశాఖ రూ.1000 కోట్లను రిలీజ్ చేసింది. రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలను సర్కార్ చెల్లించింది. దీంతో 2025 అక్టోబర్ వరకు బకాయిలను ప్రభుత్వం క్లియర్ చేసింది. గతంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు ప్రతి నెల ఉద్యోగుల బకాయిల కోసం ప్రభుత్వం రూ.700 కోట్ల చొప్పున చెల్లిస్తూ వస్తోంది. ఈనెల(ఏప్రిల్) బకాయిల చెల్లింపులను రూ.700 కోట్ల నుంచి రూ.1000 కోట్లకు పెంచింది. మిగిలిన ఉద్యోగులకు సంబంధించి త్వరలోనే నెలకు వెయ్యి కోట్ల చెప్పున విడుదల చేస్తూ బకాయిలన్నింటీని క్లియర్ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

# జైపూర్ ఎస్సైగా లింగపెల్లి భూమేష్ బాధ్యతల స్వీకరణ

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత**
**నూతన ఎస్సై లింగపల్లి భూమేష్**

**జైపూర్ : వాస్తవం**

మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ నూతన సబ్-ఇన్‌స్పెక్టర్‌గా లింగపెల్లి భూమేష్ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.పోలీస్ శాఖలో చేపట్టిన ఇటీవలి బదిలీల్లో భాగంగా జైపూర్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న రాజశేఖర్ చెన్నూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, రామగుండం కమిషనరేట్ పరిధిలో సేవలందిస్తున్న భూమేష్‌ను జైపూర్‌కు నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.బాధ్యతల స్వీకరణ అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమైన నూతన ఎస్సై భూమేష్ మాట్లాడుతూ, ప్రజలకు సత్వర న్యాయం అందించేలా పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు రావచ్చని, పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలి

**అనధికారిక వ్యక్తులకు ఫోన్ ద్వారా ఓటీపీలు ఇతర సమాచారం ఇవ్వవద్దు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**వాస్తవం : ఇల్లంతకుంట**






సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాల ల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా సైబర్ క్రైమ్ పై ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్ తదితర శాఖల ఆద్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంక్, ఇతర సంస్థల నుంచి ఫోన్ చేస్తున్నామని, ఓటీపీ, ఇతర వివరాలు అడిగితే చెప్పవద్దని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఏపీకే ఫైల్స్ ఫోన్ కు పంపి హ్యాకింగ్ చేస్తారని తెలిపారు. మొబైల్ ఫోన్ విని యోగించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.బాలికలు, కిశోర బాలికలు, యువతులు ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే సంబంధిత హెల్ప్ లైన్ లో సంప్రదించాలని తెలిపారు.విద్యార్థులు ఆటలు ఆడాలని, కచ్చితంగా చదవాలని తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం చేయాలని, ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు.జిల్లాలో ఎవరైనా సైబర్ క్రైమ్‌కు గురైతే వెంటనే 1930 లేదా సమీప పోలీసులను సంప్రదించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. ఎలాంటి గుర్తింపు లేని వారు ఫోన్ చేసి ఓటీ పీ, ఇతర వివరాలు చెప్పమంటే స్పందించవద్దని తెలిపారు. మహిళలు, యువతల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయవద్దని సూచించారు. కొందరు వ్యక్తులు మహిళలు, యువతుల ఫొటోలు మార్ఫింగ్ చేసి ఇబ్బందులకు గురిచేసే ప్రమాదం ఉందని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ, సర్పంచ్ గన్నారం వసంత, తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**వాస్తవం : ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట మోడల్ స్కూల్ విద్యార్థులు బుధవారం రోజున ప్రకటించిన ఎస్ ఎస్సి ఫలితాలలో సత్తా చాటారు. ఈ మోడల్ స్కూల్ నుండి94 నాలుగు మంది విద్యార్థులు హాజరు కాగా 94 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 100% 500 లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 76 మండల టాపర్‌గా ఎం హర్షిణి 588 మార్కులు బి సాయి హర్షిత 586 జి.అఖిల 585 ఎన్ మహీత 582 హాఫ్స తహీమిన సమా హుర్మిన్ 577 ఎన్.సహస్ర 574 కె. హర్ష వర్ధిని జి.సాయి ప్రసన్న సి హెచ్ స్మితా రెడ్డి 573 ఎం.నిత్య 571 ఎ.సౌజన్య కె.వర్షిత 570 మార్కులు సాధించిన విద్యార్థులు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.




**ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట మోడల్ స్కూల్ విద్యార్థులు బుధ వారం రోజున ప్రకటించిన ఎస్ ఎస్సి ఫలితాలలో సత్తా చాటారు.**

## పొనూర్‌లో
# ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సర్పంచ్ వేముల సుధ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**


**వాస్తవం : జైపూర్**



జైపూర్ మండలం పొనూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ వేముల సుధ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి నష్టపోవద్దని సూచించారు.రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం 17% లోపు ఉండేలా ఆరబెట్టుకొని, శుభ్రం చేసుకొని కేంద్రానికి తీసుకురావాలని అధికారులు కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబం ధించిన డబ్బులు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ అవుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ సి ఏ శ్వేత వి ఓ లీడర్ ఈశ్వరి మహిళా సంఘాల సభ్యులు, వార్డ్ సభ్యులు చిలుకమ్మా కాంగ్రెస్ నాయకులు బక్కరెడ్డి సంపత్ గ్రామ రైతులు శ్రీధర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,మంతెన స్వామి,సమ్మయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వేలాల శ్రీ కాశీ విశ్వనాథ ఆలయంలో
# పౌర్ణమి రోజున గాయత్రీ హోమం

**వాస్తవం : జైపూర్**



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లోని వేలాల గ్రామంలో వెలసిన శ్రీ కాశీ విశ్వనాథ ఆలయంలో వైశాఖ పౌర్ణమి పర్వదినమైన మే 1వ తేదీ శుక్రవారం విశేష గాయత్రీ హోమం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు, నిర్వాహకులు తెలిపారు.పౌర్ణమి తిథి సర్వదోష నివారణకు అత్యంత శ్రేష్ఠ మైనదని, ఈ రోజున గాయత్రీ మంత్ర సహిత హోమం చేయడం వల్ల సకల గ్రహదోషాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు, అనారోగ్య సమస్యలు తొలగిపోతాయని వారు పేర్కొన్నారు. ఈ మహత్తర హోమంలో భక్తులు స్వయంగా పాల్గొని తమ గోత్రనామాలతో సంకల్పం చెప్పించుకోవచ్చని తెలిపారు.హోమ కార్యక్రమం మే 1వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతుందని, అనంతరం తీర్థప్రసాదాల వితరణ ఉంటుందని వివరించారు. ఇలాంటి దివ్యమైన అవకాశాన్ని భక్తులం దరూ సద్వినియోగం చేసుకొని స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు.

# నిరుపేద దహన సంస్కారాలకు సాయం




**వాస్తవం : వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన బోరుగల్ల శంకర్ (50 ) ప్రమాదవశాత్తు వాటర్ ట్యాంకర్ బోల్తా పడి మంగళవారం సాయంత్రం అకాల మరణం చెందారు. మృతుడికి భార్య లక్ష్మి కుమారుడు రేవంత్ (16 ), కూతురు నిహారిక (14) ఉన్నారు. బుధవారం దహన సంస్కారాలు నిర్వహించు నున్నట్లు వారి బంధువులు తెలియజేసి మీ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబానికి చెందిన బోరుగల్ల శంకర్ దహన సంస్కారాలకు సహకారం అందించండని కోరడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఇతర వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయగా దాతలు స్పందించి రూ.6500 విరాళంగా అందించడంతో ఆట్టి రూపాయలను బుధవారం మానాల గ్రామానికి పంపించి అతని సతీమణి లక్ష్మికి దహన సంస్కారాల గురించి తక్షణ సహాయంగా అందజేశారు.నిరుపేద మృతికి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించినందుకు దాతలకు కుటుంబీకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిమెంట్ బ్రిడ్జి వద్దంట

# మొరం బ్రిడ్జే ముద్దంట

### మందమర్రి మండలంలో డబ్బులు మింగిన బ్రిడ్జి ముందు పడ్డందుకు నిరుపేద కూలీని ముంచిన వైనం

**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండల పరిధిలోని శంకరపల్లి గ్రామంలో 2024 సంవత్సరంలో కురిసిన అతి భారీ వర్షాల వల్ల కొట్టుకుపోయిన కల్వర్టు నిర్మాణానికి గాను రాష్ట్ర ప్రభుత్వం 80 వేల రూపాయలు ఈ గ్రామానికి సాంక్షన్ చేసింది. ఆ 80,000 చెక్కు ఎంపీడీవో పరిధిలో ఉంది. ఎంపీడీవో ఆధ్వర్యంలోనే ఆయన స్వీయ పర్యవేక్షణలోనే గ్రామానికి సంబంధించిన చిన్నపాటి గృహాలు నిర్మించే ఒక నిరుపేద, రోజువారి కూలి మేస్త్రి నా గ్రామమే కదా అని ముందుకొచ్చి తను నిర్మించడానికి సిద్ధమై, గ్రామస్తులు అదేవిధంగా గ్రామ సెక్రెటరీ ఆధ్వర్యంలో.. కమిటీ వేసి 80 వేల రూపాయల కంటే నిర్మాణానికి ఎక్కువ డబ్బులు అవసరం పడితే .. గ్రామపంచాయతీకి చెందిన గ్రాంట్లలో నుండి ఇవ్వడానికి తీర్మానం చేశారు. ఇది గ్రామంలో అందరికీ తెలిసిన విషయమే. . ప్రస్తుతం ఈ కల్వర్టు నిర్మాణం 2024లో నిర్మాణం చేశారు. దీనికి 1,80,000 రూపాయలు ఖర్చుయింది. ఇది ఎంపీడీవో మూడు -నాలుగు సార్లు వచ్చి ఈ నిర్మాణాన్ని స్వయంగా పర్యవేక్షణ చేశారు కూడా.. ఇది ఫోటో ఫైల్‌లో కనబడుతుంది. ప్రస్తుతం ఆ కల్వర్టు నిర్మించిన మేస్త్రి బిల్లు చెల్లించమని అడగగా..మీరు కల్వర్టును మొరంతో నిర్మించమంటే, సిమెంటుతో నిర్మించారు కాబట్టి, 80,000 చెక్కు రివర్స్ వెళ్ళింది. ప్రస్తుతం మా దగ్గర డబ్బులు లేవు, నేను ఏం చేయలేను అని సమాధానం ఇచ్చాడు. కల్వర్టు నిర్మాణం చేస్తుండగా నాలుగైదు సార్లు వచ్చి స్వయంగా పర్యవేక్షణ చేసి, చివరికి ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం. ఒక మండల పరిధి అధికారి మాట్లాడే మాటలేనా.. ఆయనకు తెలియకుండా.. ఈ నిర్మాణం చేపట్టారా.. ఆ గ్రామస్తులు, ఒక పేదవాన్ని ముంచడానికి ఇన్ని అబద్ధాలు ఆడాలా.. ఆ అధికారి ఇచ్చిన సమాధానానికి ఏం చేయాలో అర్థం కాక ..లబోదిబో మంటూ.. ఆ పేద మేస్త్రి గుండెలు బాదుకుంటున్నాడు. అసలే రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు వారివి 80000 సాంక్షన్ అయిన చెక్కు చేతిలో ఉందని చెప్పి, ఇంత మోసం చేస్తారా.. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా ఒక ఎంపీడీవో తలుచుకుంటే నిజంగా నిర్మాణం చేపట్టిన పనులకు బిల్లు ఇవ్వలేడా..? ఇందులో ఏదో తిరకాసు ఉంది అంటున్నారు గ్రామ ప్రజలు. ఎలా సార్ మరి నా పరిస్థితి ఏంటి ? అని సదరు మేస్త్రి నిలదీస్తే.. 2,50000 వేల మరో కొత్త బిల్లు పెట్టాను, అది వచ్చేంతవరకు వేచి చూడమంటున్నాడు. బిల్లు పెట్టింది పెట్టంది ఎవరికి తెలియదు, ఒకవేళ బిల్లు పెడితే బి 2 సంవత్సరాల నుండి రిజల్ట్ ఏదో ఒకటి ఉంటుంది కదా, ఇప్పటికీ అలీ లేదు -తూలీ లేదు, అసలు బిల్లు వస్తుందా.. లేదా తెలియదు, ఆ బిల్లు ఫైలు ఇక్కడుంది, అక్కడుంది, ఇప్పుడు వస్తుంది ,రేపు వస్తుంది అంటూ.. కాలాన్ని వెల్లదీస్తూ.. కటిక పేదరికం అనుభవిస్తున్న కూలీ మేస్త్రి కన్నీటికి





కారకులౌతున్నారు. ఇప్పటికైనా.. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై పూర్తి వివరాలను ఆరాధిసి పేద మేస్త్రి దీన గాథను పరిగణలోకి తీసుకొని ,వాస్తవాన్ని గ్రహించి, పేద మేస్త్రికి తను కల్వర్టు నిర్మాణానికి పెట్టిన 1,80,000 రూపాయల ఖర్చును అందించి న్యాయం చేయాలంటూ.. అభిప్రాయపడుతున్నారు. లేని పక్షంలో ఎంపీడీవో, కలెక్టర్ కార్యాలయాల ముందు మేస్త్రి కుటుంబ సభ్యులు ధర్నా చేయవలసి ఉంటుందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి శివారులో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కరీంనగర్ సిరిసిల్ల ప్రధాన రహదారిపై వేగంగా వచ్చిన లారీ బైకును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడుని బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఉదయాన్నే ఈ ప్రమాదం జరగడంతో స్థానికంగా విషా దం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని



ట్రాఫిక్‌ను క్రమబద్ధికరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.


జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## పదవ తరగతి ఫలితాలలో

# సత్తా చాటిన అక్క చెల్లె

**ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు**

**వాస్తవం : సిరిసిల్ల**

పదవ తరగతి ఫలితాలు బుధవారం వెల్లడించగా, సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటారు. ఈ పాఠశాల నుండి 33 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.. వీరిలో ఒగ్గు అఖిల 569 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా వీరి చెల్లెలు ఒగ్గు అక్షయ 566 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరు ఇద్దరు కవలలు కావడం విశేషం. తరువాత స్థానాల్లో నర్మెట్ట మనస్విని 559 మార్కులు, వాసం సాహితి 555,అరుణ్ కుమార్ 546,శ్రీవిద్య 545,రేవంత్ 545, చరణ్ రాజు 531, లహరి 531,సురేఖ 530,రాం చరణ్ 525,కీర్తన 525,నూనె శ్రీ నిధి 520,సూర అక్షయ 513,హరి




512,మధుమిత 506,హర్ష వర్ధన్ 505 మార్కులు సాధించారు.. ఉత్తీర్ణత పొందిన విద్యార్థులలో 16 మంది 500కి పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కైరి పద్మ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ కంది సుజాత, ఉపాధ్యాయ బృందం కొండికొప్పుల రవి, ముంజ రమ, వేముల అంజలి, వొద్యారం మధుసూదన్, అనిల్ కుమార్,మిరియం, లత, త్రివేణి లు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు.

# అచ్చయ్య కుంటలోకి ఎల్లంపల్లి నీటి విడుదల

వాస్తవం-రుద్రంగి

రుద్రంగి మండల కేంద్రంలోని అచ్చయ్య కుంట చెరువు నింపుటకు గాను ఎల్లంపల్లి నీటిని విడుదల కు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు స్థానిక నాయకులు,రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఈ సంవత్సరం నాలుగవసారి ఎల్లంపల్లి నుండి నీటిని మల్యాల పంప్ హౌస్ ద్వారా రుద్రంగికి విడుదల చేయడం జరిగిందని,మొదట నాగారం చెరువు ఇప్పుడు అచ్చయ్య కుంటకు నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు. దీని ద్వారా పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉందని



అందరికీ వినియోగంగా ఉంటుందని అన్నారు.అచ్చయ్య కుంటకు నీరు చేరడానికి కాలువను స్థానిక నాయకులతో కలిసి మరమ్మతులు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ పున్నూరు శ్రీనివాస్, కామిరే శంకర్, తర్రే మనోహర్, దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, కట్కూరి దాసు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ఆది శ్రీనివాస్

వాస్తవం : రుద్రంగి

రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ



మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, గ్రామపంచాయతీ సర్పంచ్ నారాయణ, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు పై విచారణ ఏది?

**పత్తా లేని ఎక్సైజ్ అధికారులు**

వాస్తవం : అందోల్

గత రెండు రోజులుగా కల్తీ కల్లు పై వస్తున్న వరుస కథనాలకు స్పందించాల్సిన ఎక్సైజ్ అధికారులు పత్తా లేకుండా పోయారు. వరస కథనాలకు అధికారులు దాడులు చేసి స్వచ్ఛమైన కల్లు పంపిస్తారని ఎదురుచూసిన కల్లు ప్రియులకు నిరాశనే ఎదురవుతోంది. కల్లు కాంట్రాక్టర్లు ఇచ్చే మామూళ్లకు తలొగ్గి వారు దాడులు చేయడం లేదని పలువురు అనుకుంటున్నారు. పత్రికల్లో వస్తే నైనా మంచి కల్లు పంపిస్తారని ఎదురు చూసిన కల్లు ప్రియులకు నిరాశనే ఎదురవుతోంది. వరస కథనాలు వచ్చినప్పటికీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా కూర్చున్నారని పలువురు అనుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని కల్తీకల్లు పై దాడులు చేసి స్వచ్ఛమైన కల్పించాలని కల్లు ప్రియులు కోరుతున్నారు.



# ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మేడే పోస్టర్ల ఆవిష్కరణ

వాస్తవం : చెన్నూర్ అర్బన్

నూట నలభైవ మే డే దినోత్సవాన్ని కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుపు కోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) జాతీయ కమిటీ పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా అర్జున గుట్టపై మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ భారత కార్మిక సంఘాల సమాఖ్య చెన్నూర్ ఏరియా నాయకులు మాట్లాడుతూ మే డే ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తగరం వెంకటేష్ , ఎగుడు సాయి, అంగ రమేష్ , తాండ్రలింగయ్య, సత్య నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల దుష్ప్రభావంపై అవగాహన



వాస్తవం : చందుర్తి

బాలల భద్రత, డ్రగ్ రహితగా రూపొందించేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధికారుల సూచన మేరకు గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడటం వలన కలిగే దుష్ప్రభావాల గురించి చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలోని అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి సత్యం గౌడ్, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్ వాడీ టీచర్లు, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ఆది శ్రీనివాస్



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలో బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు.ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ దూది మనీషా-శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో గురుకుల విద్యార్థుల సత్తా





వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

పదవతరగతి పరీక్షా ఫలితాలు బుధవారం వెలువరించగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ గురుకుల వసతి పాఠశాలలోని విద్యార్థులు సత్తా చాటారు.సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మొత్తం 504 మంది పరీక్షా రాయగా 501 విద్యార్థులు ఉత్తీర్ణులు అయారు. మొత్తం 7 పాఠశాల లో మొత్తం 5 పాఠశాల లు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు 99.4 శాతం, 88 విద్యార్థులు 90 శాతం మార్కులు సాధించారు. ఇల్లంతకుంట పాఠశాల లోని మండడి హానీ 586, బి రుచిత 580, బాపురపు ఇందన 579, చిన్నబోనాలలో గంగుల మధుమిత 575, బోయినపల్లి పాఠశాలలో మాచర్ల ఉమేష్ చంద్ర 575 మార్కులు సాదించారు.పదవ తరగతి ఫలితాల్లో గురుకుల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# గంజాయి నిర్మూలనలో మేము సైతం

**కోమటిచేను గ్రామ ప్రజల నిర్ణయం**

**గంజాయి తాగితే 50 వేల రూపాయల జరిమానా లేదా కుల సంఘ బహిష్కరణ**

(దుర్గం వెంకటస్వామి )

**వాస్తవం : కాసిపేట**

మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, కోమటిచేను గ్రామంలో ప్రజలంతా ఏకమై, తమ గ్రామాన్ని గంజాయి రహిత గ్రామంగా మార్చుకోవాలని విస్తృత చర్చలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. గత కొంతకాలంగా పల్లెల్లో గంజాయి చాప కింద నీరులా విస్తరిస్తున్న సందర్భంలో, పసి జీవితాలని చిదిమేస్తున్న గంజాయి నివారణకై విస్తృత చర్చలు జరిపి, మత్తులో మునిగిపోతున్న తమ యువతను కాపాడుకోవడానికి మేము సైతం అని గ్రామ ప్రజలంతా ముందుకొచ్చారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. సరదాగా మొదలై గంజాయికి బానిసలుగా మారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని, చదువు మధ్యలోనే ఆపేసి అల్లరి చిల్లరిగా తిరుగుతూ..ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని, గంజాయి కొనుగోలు కోసం తల్లిదండ్రులను వేధించడం,దొంగతనాలకు పాల్పడడం, వంటి పనులు చేస్తూ.. కుటుంబాలను ఆర్థికంగా మానసికంగా నష్టపరుస్తున్నారని భావించి,గ్రామ ప్రజలందరు కలిసి గంజాయి నివారణ పై విస్తృత చర్చలు జరిపి తమ గ్రామానికి కచ్చితమైన "కట్టుబాట్లు" ఏర్పాటు చేసి గంజాయి నివారణలో "మేము సైతం" అనే నినాదంతో ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు.



ఈ సందర్భంగా శ్రీ రామ సాయి మందిర్ గుడి నిర్వాహకులు రమటెంకి రాజలింగు మాట్లాడుతూ.. పిల్లలు గంజాయి బారిన పడకుండా చూడటంలో తల్లి దండ్రుల పాత్ర అత్యంత కీలకమని, తమ పిల్లలు ఎలాంటి వారితో స్నేహం చేస్తున్నారో,ఎలాంటి ప్రదేశాలలో తిరుగు తున్నారో, గమనిస్తూ ఉండాల ని,ఒకవేళ తమ పిల్లలు గంజాయి వాడుతున్నారని అనుమానం వస్తే.. కఠినంగా శిక్షించడం కంటే, పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ.. గంజాయి వలన కలిగే ప్రమాదాల గురించి తెలియజేసి, వారికి జీవితం విలువ,చదువు ఆవశ్యకత, సమాజంలో తమ గౌరవం గురించి తెలియజేస్తూ.. సరైన మార్గంలో పెట్టాలని, అవసరమైతే వైద్యులతో కౌన్సిలింగ్ ఇప్పించాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా కోమటి చేను కుల పెద్దలు ,రామటెంకి రామ్చందర్, వెంకటి మాట్లాడుతూ.. మా కుల సం ఘంలో ఉన్న వారు ఎవరైనా గంజాయి తాగుతున్నట్టు గాని, లేదా గంజాయిని ప్రోత్సహిస్తున్నట్టు గాని, లేదా గంజాయిని అమ్ము తున్నట్టుగాని రుజువైతే వారికి 50 వేల రూపాయల జరిమానా లేదా కుల సంఘ బహిష్కరణ చేస్తామని, అటువంటి వారిని మరి ఏ ఇతర కుల సంఘాలలో కూడా తీసు కోరాదని కట్టుదిట్టం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కోమటి చేను సర్పంచ్ జాడి మాణిక్య శంకర్, ఉప సర్పంచ్ కొడప అనంతరావు మాట్లాడుతూ.. గంజాయి నివారణకై ప్రజలలో అవగాహన కల్పించడం అత్యవసరమని దాని కోసమై.. యువత జీవితంలో చదువు యొక్క ఆవశ్యకతను తెలియజేయడానికి ప్రతి గ్రామ సభలో ఉపాధ్యాయులతో అవగాహన చర్యలు, అలాగే గంజాయి శరీరంపై చూపే దుష్పరిణామాల గురించి వైద్యులతో అవగాహన చర్యలు,అదేవిధంగా, గంజాయి వినియోగం గానీ, అమ్మడం గాని ప్రోత్సహించడం గాని చేస్తే, ఎటువంటి కఠిన శిక్షలు ఉంటాయి అనేది పోలీస్ శాఖ వారితో, అవగాహన చర్యలు నిర్వహిస్తామని, తమ గ్రామ పంచాయతీ ప్రజలను గంజాయి బారిన పడకుండా కాపాడుకోవడం తమ బాధ్యత అని తెలియజేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ జాడి రామ్ చందర్,రామటెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ గ్రామంలో గంజాయి నివారణ సదస్సులు నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కి,వినతి పత్రం అందజేస్తామని తెలియజేశారు.అదేవిధంగా గంజాయి నివారణలో "మేము








సైతం" అంటూ.. యువ నాయకులు,దుర్గం సూర్యప్రకాష్, దుర్గం వర్ష కృష్ణ మాట్లాడుతూ.. గ్రామంలో గంజాయి నివారణకై, ఏ సభనైనా, ఏ సదస్సైన మేము ముందుండి నిర్వహిస్తామని గ్రామాన్ని గంజాయి రహిత గ్రామంగా మార్చడం మా బాధ్యతగా భావిస్తామని తెలియజేశారు. ఈ విధంగా తమ గ్రామాన్ని గంజాయి రహిత గ్రామంగా మార్చుకునేందుకు కోమటిచేను గ్రామ కుల పెద్దలు,వార్డు మెంబర్లు,సర్పంచ్, ఉపసర్పంచ్, అడ్వకేట్స్, యువ నాయకులు, మరియు గ్రామ ప్రజలు అందరూ ఒక తాటి మీదికి వచ్చి విస్తృతమైన చర్చలు జరిపి ఊరికి కట్టుదిట్టమైన కట్టుబాట్లను ఏర్పరిచి,తమ గ్రామాన్ని తామే గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దుకుంటామని తీర్మానం చేసి చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు.

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి సమావేశం

**వాస్తవం : రామగిరి**

రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయిన టువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి,ఇతర సభ్యులు చర్చించారు.ఈ సమావేశంలో సెంటినరీ కాలనీ లోని సూపర్ బజార్ ఏరియాలో ఖాళీగా ఉన్న రూము లను కంపెనీలో రిటైర్మెంట్ అయిన వారికి కేటాయించడం,సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లో ఎర్ర మట్టిని పోయడం,ఐరన్ స్టేజ్ నీ సి.ఈ.ఆర్ క్లబ్ ముందుకు మార్చడం,వి.టి.సి లో ఉద్యోగులు కూర్చోడానికి పూర్తి స్థాయిలో ఫర్నీచర్ ఏర్పాటు చేయడం,కాలనీ లోని అంతర్గత రోడ్లు మరమ్మతులు చేయడం,మిగిలిన క్వార్టర్స్ బ్లాక్ లకు కూడా పెయింట్ వేయడం, సెక్యూరిటీ కార్యాలయం, ఓసిపి-2 ఎస్ అండ్ డి,ఎలక్ట్రికల్ సెక్షన్ లో ఆర్.ఓ.ప్లాంట్ ను ఏర్పాటు చేయడం,ప్రమోషన్ విధానం లేటు కాకుండా ఇప్పటి వరకు ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేయడం,స్క్రాప్ యార్డ్ ను ఏర్పాటు చేయడం,ఓ.సి.పీ-2 డ్రాగ్ లైన్,స్పెడర్స్,క్రషర్ లను పని విధానం లోకి తీసుకోవడం లేదా వాటిని అమ్మడం,వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో భారీ యంత్రాలలో ఎ.సి.లు పనిచేయడం లేదని సదరు కాంట్రాక్టర్ కు తెలియ జేయడం,ఓ సి పి-2 క్యాంటీన్,ఆఫీస్ మొదలగు వాటిలో నీటి సమస్య అధికంగా ఉండడం, జి.టి.హాస్టల్ లోని ఐదు రూములను కార్మికులకు ఇవ్వడం, లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల



పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.తిరుపతి రావు, విజయ రాఘవ,బి.క్రాంతి,ఏరియా ఇంజనీర్లు వి.వి.సుధాకర్ రెడ్డి,కె.యాదయ్య, ఎస్వోటు జి.ఎంలు బండి సత్య నారాయణ,బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, జి.శంకర్,సివిల్ డిజియం బి.రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం,ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఉదయ్ భాస్కర్,చంద్ర శేఖర్,సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరు ద్దీన్, అధికారులు రవి చరణ్, సునీల్,ప్రసాద్,సుజీత్,శ్యామల,మేఘన,ప్రవీణ్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ

## వ్యక్తిపై కేసు నమోదు

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి తప్పుడు పత్రాలతో మోసానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నాగుల తిరుపతి అనే వ్యక్తి తన ఇంటిపై బ్యాంకు రుణం హౌసింగ్ లోన్ పొందాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో లోన్ కోసం అవసరమైన ఇంటి ధ్రువీకరణ పత్రాలపై నర్సింగాపూర్ పంచాయతి కార్యదర్శి కళాజ్యోతి సంతకాన్ని నిందితుడు ఫోర్జరీ చేశాడు. అంతేకాకుండా, తన స్వార్థ ప్రయోజనాల కోసం గ్రామ పంచాయతీకి సంబంధించిన నకిలీ స్టాంపులను కూడా సృష్టించి అధికారులను, బ్యాంకు ప్రతినిధులను ఉద్దేశపూర్వకంగా మోసం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి కళాజ్యోతి, తన సంతకాన్ని, కార్యాలయ ముద్రలను దుర్వినియోగం చేసిన తిరుపతిపై చర్యలు తీసుకోవాలని చందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి దరఖాస్తు మేరకు నిందితుడు నాగుల తిరుపతితో పాటు, ఈ మోసంలో అతనికి సహక




రించిన ఇతర వ్యక్తులపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ అధికారుల సంతకాలను, ముద్రలను ఫోర్జరీ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కాటారం కేజీబీవిలో మెరుగైన ఫలితాలు




**వాస్తవం : కాటారం**

10వ తరగతి ఫలితాల్లో కేజీబీవి కాటారం విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం 35 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరై, అందరూ ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. విద్యార్థినుల్లో ముక్కెర సుమశ్రీ 567 మార్కులతో ప్రతిభ కనబరిచగా, బండ ప్రియవర్ధిని 545, బక్కతట్ల శ్రావణి 544, తట్ల అక్షయ 533, కే. శరణ్య 527, ఏ. చంద్రకళ 507 మార్కులు సాధించారు. జిల్లాలోని 11 కేజీబీవిల్లో ముక్కెర సుమశ్రీ 567 మార్కులతో ప్రథమ స్థానం సాధించడం విశేషం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత, ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు.

### జేఎన్టీయూ కాలేజీ కార్మికుల సమస్యలపై

# తొట్ల తిరుపతి యాదవ్‌కు వినతి పత్రం

**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో,జేఎన్టీయూ కాలేజీలో పనిచేస్తున్న స్వీపర్, సానిటైజర్ కార్మికులు తమ సమస్యలపై మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను ఆయనకు వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా పెరిగిన వేరియబుల్ డియర్‌నెస్ అలవెన్స్ ను ఇప్పటివరకు చెల్లించకపోవడం దురదృష్టకరమని తెలిపారు. తక్కువ వేతనాలతో కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు



రావలసిన హక్కులను కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి,కాలేజీ యాజమాన్యంతో స్వయంగా మాట్లాడి కార్మికుల సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు వెంకన్న,కార్మికులు పాల్గొన్నారు.

### మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో

# సమావేశమైన జిల్లా కలెక్టర్



**వాస్తవం : రాజేంద్రనగర్**

నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని అన్నారు. 252 జీఓకు అనుగుణంగా నియమ, నిబంధనలు పాటించాలని సూచించారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. సమావేశంలో డీపీఆర్ఓ బాలేశ్వరి, డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె.శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ ఉప్పరి, సయ్యద్ ఇక్రముల్లా హుస్సైని, అన్నవరపు శేఖర్ బాబు, మహ్మద్ సిరాజ్, గంజి ప్రదీప్ కుమార్, సిహెచ్.రాంరెడ్డి, ఏం. శ్రీనివాస్, యు.శివ కుమార్, రొయ్యల రాజు, ఏఈఐఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను నివారించవచ్చు

**వాస్తవం-ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గ్రామ ప్రజలతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఎస్సై రాహుల్ రెడ్డి మాట్లాడారు. ప్రమాదాలను ముందుగానే గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటే వాటిని అరికట్టడం సాధ్యమని ఆయన తెలిపారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే స్పందించేందుకు అత్యవసర ఫోన్ నంబర్లు గుర్తుంచుకోవాలని సూచించారు. మహిళల భద్రత దృష్ట్యా అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే భద్రతా యాప్‌లను మొబైల్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పారు. ప్రమాద సమ



యంలో వెంటనే సమాచారాన్ని అందిస్తే పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా పోలీసులు త్వరగా స్పందిస్తారని తెలిపారు. విద్యార్థులు, చిన్నపిల్లలు వాగులు, చెరువుల్లో ఈతకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి ఇంటి ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను నియంత్రించడంలో, నేరస్థులను గుర్తించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటాయని ఎస్సై రాహుల్ రెడ్డి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగం చేయాలి

**వాస్తవం : మాడుగులపల్లి :**



మండల పరిధిలోని గారకుంటపాలెం ఐకెపి కేంద్రం మరియు నిడమనూరు పిఎసిఎస్ సెంటర్ ద్వారా పిపిసి కన్వేకల్ సెంటర్ ధర్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి సందర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రతిరోజు లారీలు వచ్చే విధంగా అధికారులు చూడాలని త్వరితగతన ధాన్యం కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే కాంటాలు జరిగేలా చూడాలని చరవాణి ద్వారా డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి కి సమాచారం అందించారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పగిళ్ల సైదులు, సర్పంచులు పెద్ది కృపాకర్ గౌడ్, బూర సరిత రమేష్ గౌడ్ , సర్నాల నాగరాజు, వీరబోయిన నాగ రాజు, నాయకులు చింత రెడ్డి యాదగిరి రెడ్డి, బొరెడ్డి రామాంజి రెడ్డి, నెర్మటి సుధాకర్ రెడ్డి, నెర్మటి వెంకట్ రెడ్డి, బోడ మల్లేష్, నెర్మటి మధుసూదన్ రెడ్డి, అనంత రెడ్డి, రఘుపతి రెడ్డి, మసిముక్కు లక్ష్మణ్, యాదగిరి పాల్గొన్నారు.

# పెళ్లి వేడుక ఊరంతా పండుగ

### సుద్దాల గ్రామ పాలకవర్గం సరికొత్త నిర్ణయం

**వాస్తవం : కోనరావుపేట**

పెండ్లి వేడుకలు ఊరంతా పండుగగా నిర్వహించేందుకు కోనరావుపేట మండలం సుద్దాల గ్రామపంచాయతీ పాలకవర్గం సరికొత్త నిర్ణయం చేసింది. గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు ఆధ్వర్యంలో సుద్దాల గ్రామంలో ప్రతి ఆడపడుచు పెళ్లి ఒక కుటుంబానికే కాదు... మొత్తం గ్రామానికే పండుగ అనే భావంతో ఆ ఆనందంలో గ్రామ పంచాయతీ కూడా భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకుంది. ప్రతి పెళ్లి వేడుకలో గ్రామ పంచాయతీ తరఫున పట్టు చీర,గాజులు, పసుపు- కుంకుమ వివాహ ధ్రువీకరణ పత్రం అందిస్తూ ఆడపడుచుల జీవితంలో ఒక మధురమైన జ్ఞాపకంగా నిలవాలని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ నిర్ణయం మన గ్రామ ప్రేమ,



పరస్పర బంధం, సంస్కృతి పరిరక్షణకు ప్రతిబింబంగా నిలుస్తుంది. బుధవారం నిర్వహించిన వివాహ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సాయి,వార్డు సభ్యులు బుర్ర రమేష్, కనక సిద్ధిరాములు, నీరటి వంశీ, కుంటెల్లి జమున- పర్శరాములు, ఉప్పుల మమత- గంగయ్య పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

## మంత్రి గడ్డం వివేకానంద

**మంచిర్యాల, ఏప్రిల్ 29 (వాస్తవం)**



నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి కేటాయించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. బుధవారం చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హత ఉన్నప్పటికీ ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం 100 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉండగా, మిగిలిన ఇండ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రహదారుల అభివృద్ధిలో భాగంగా బావురావుపేట నుండి కత్తెరసాల వరకు రూ.5 కోట్లతో, బావురావుపేట నుండి కాచనపల్లి వరకు రూ.3 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో రహదారులు, మురుగు కాలువలు, తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని, పారిశుద్ధ్య నిర్వహణను పకడ్బందీగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. భూ నిర్వాసితులకు రూ.26 కోట్ల నష్టపరిహారం మంజూరు చేసినట్లు తెలిపారు. నీటి సమస్యల పరిష్కారానికి 300 బోర్‌వెల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చెన్నూర్ పరిధిలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో సుమారు రూ.5,500 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు చేపట్టిన గృహ నిర్మాణ పనులను దశలవారీగా పరిశీలించి బిల్లులు చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం రెండో విడత కార్యక్రమాన్ని జూన్ నెలలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్‌టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేసి వారి హక్కులను రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జర్మన్ భాష శిక్షణ అందిస్తున్నామని, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ల ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను పెంపొందిస్తున్నామని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. అలాగే చెన్నూర్ మండల కేంద్రంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్‌తో కలిసి చెన్నూర్ మండల కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



**స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, పరిశీలకులు ఆర్. దశరథ్**

**మంచిర్యాల, ఏప్రిల్ 29 (వాస్తవం)**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, పరిశీలకులు ఆర్. దశరథ్ సూచించారు. బుధవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు తదితర అధికారులతో కలిసి అన్ని మండలాల తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. అధికారులు తమ పరిధిలోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు నమోదు చేసిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరగా పరిశీలించి పరిష్కరించాలని, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను ధృవీకరించి జాబితా నుండి తొలగించాలని సూచించారు. ఒకే నియోజకవర్గంలో చిరునామా మారిన వారికి నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో ఓటు నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలకు మారిన వారిని ప్రస్తుత జాబితా నుండి తొలగించాలని తెలిపారు. జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని, ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# పనులు పూర్తి చేయాలి

## అధికారులను కోరిన మాజీ కార్పొరేటర్



**వాస్తవం : జూబ్లీహిల్స్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ తహ బేకరీ లేన్ లో రూ 12 లక్షల వ్యయంతో జరుగుతున్న సివరేజ్ పనులను మాజీ కార్పొరేటర్ ( రహమత్ నగర్ ) సి.ఎన్. రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ, "ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే మా ప్రథమ ప్రాధాన్యత. శ్రీరామ్ నగర్ వాసులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.12 లక్షల రూపాయల తో ఈ పనులు చేపట్టామని. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు.

## పసికందు ప్రాణానికి అండగా నిలిచిన ధర్మపురి ఎస్ఐ గురుక మహేష్

**శస్త్ర చికిత్సకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేత**



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఓ పసికందు గుండె శస్త్రచికిత్స కోసం ప్రాణపణంగా పోరాడుతున్న వేళ...ఆ కుటుంబానికి అండగా ధర్మపురి ఎస్ఐ గురుక మహేష్ రూ. 50 వేలు స్వయంగా గ్రా మానికి చేరుకుని బాధిత కుటుంబానికి అందజేశారు. పోలీస్ విధుల్లో ఎన్నో ఒత్తిళ్లు, బాధ్యతలు మధ్య పనిచేస్తూ ఒక పసి కందు ప్రాణం కోసం ఇంత పెద్ద మనసుతో ముందుకు రావడం నిజంగా అరుదైన విషయం. గురుక మహేష్ ఈ చర్య ప్రజల్లో అపారమైన విశ్వాసాన్ని నింపడమే కాకుండా మానవత్వం ఇంకా బ్రతికే ఉంది అనే సందేశాన్ని గట్టిగా వినిపించింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానికులు మహేష్‌ని కొనియాడారు. బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతాభావంతో కన్నీటి పర్యంతమై ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి



**వాస్తవం - ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు 71 మందికి 71 మంది 100% ఉత్తీర్ణత సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ ఎలగందుల నరసింహులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలియజేసి, వారి కృషికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేటలో ఈ అద్భుత ఫలితాలు సాధించడంలో ప్రధానోపాధ్యాయులు మనోహరాచారి ,ఉపాధ్యాయ బృందం చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. పాలకవర్గం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే ఇలాంటి ఉత్తమ ఫలితాలు రావడం గ్రామానికి గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి తమ గ్రామానికి గౌరవం తీసుకురావాలని సర్పంచ్ ఎలగందుల నరసింహులు కోరారు.

వాస్తవం డెయిలీ.ఇన్ ఉన్నది ఉన్నట్లుగా



# ఆహ్వానం అందితే ఊరుకుడే?

ఆహ్వాన పత్రిక అందితే చాలు.ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ వాహనాల్లో డాబు దర్పం చూపెడుతూ వేడుకలకు హాజరవుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నట్లుగా సామాజిక మాధ్యమాల్లో తెగ ప్రచారం చేసుకుంటున్నారు.అసలు ప్రైవేటు కార్యక్రమాలకు ప్రభుత్వ వాహనాలను వినియోగించవచ్చా? ప్రజాధనం దుర్వినియోగం చేయవచ్చా? అనే సందేహం పలువురిలో ఉంది.

**బయట తిట్టుకునుడు వేడుకల్లో కౌగిలించుకునుడు**
**వేదికల మీద బండ బూతులు వేడుకల్లో ఇకిలింతలు**
**ఎవరినైనా తిడుతాం..ఎవరితోనైనా కలుస్తాం**
**మేం చేస్తే రైట్..రైట్..అనుచరులకు మాత్రం పరిమితులు**
**అనుమతి లేకుండా**
**మంత్రొచ్చినా ముఖం చూపించొద్దు**
**ఫొటోలకు ఫోజులిచ్చారా ఇక అంతే**
**దగ్గరకు రావొద్దంటున్న ఎమ్మెల్యేలు**
**అట్టహాసంగా నేతల ఇంటి వేడుకలు**
**కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్న వైనం**
**నిరాడంబరంగా ఉండాల్సిన నేతలే**
**దర్పం చూపెడితే ఎలా?**
**ఎన్నికల అఫిడవిట్‌లో స్వంత కారు కూడా లేదంటారు**
**ఇంటి వేడుకలకు కోట్లాది రూపాయల దుబారా**
**ప్రత్యర్థి పార్టీ నేత బారసాల వేడుకకు**
**సీఎం హాజరయ్యే తీరిక**
**స్వంత పార్టీ కార్యకర్తలకు మాటే బంగారమాయె**
**పక్క రాష్ట్రనేతల వివాహాలకు హాజరయ్యే తీరిక**
**ఆర్టీసీ సమ్మెలో ఊపిరితీసుకున్న**
**డ్రైవర్ కుటుంబానికి దక్కని ఓదార్పు**
**ఇదీ నేటి మన రాజకీయ నేతల తీరు..**
**అన్ని పార్టీల నేతలది అదే తోవ**

నిరాడంబరంగా చేసుకోవాల్సిన వివాహాది శుభకార్యాలు అత్యంత అట్టహాసంగా జరుపుకుంటున్న ఒరవడి ఇటీవల బాగా పెరిగింది.ముఖ్యంగా సినీ తారలు,రాజకీయ నేతలు తమ ఇంటి వేడుకలను కోట్లాది రూపాయలను ఖర్చుచేసి అత్యంత వైభవంగా నిర్వహిస్తూ ఔరా అనేలా చేస్తున్నారు.ఒకరిని మించి మరొకరు పెండ్లి వేడుకలు,నిశ్చితార్థాలు,ముందస్తు పెళ్లివేడుకలు,వివాహానంతర విందులు ఇలా చెప్పుకుంటూపోతే ఏదో ఒకటి తమ దర్పం చూపించుకునే ట్రెండ్ బాగా ముదిరింది.ఇదంతా వ్యక్తిగత వ్యవహారమే కావచ్చు.వారికి ఇష్టం వచ్చిన రీతిలో నిర్వహించుకునే స్వేచ్ఛ ఉంటుంది.దాన్ని కూడా కాదనలేం.కానీ నలుగురికి ఆదర్శంగా ఉండాల్సిన రాజకీయ నేతలు,సినీతారలు శుభకార్యాల పేరిట కోట్లాది రూపాయలను దుబారా చేయడం ఏంటనే ప్రశ్నలు వస్తున్నాయి.



నిరాడంబరంగా చేసుకోవాల్సిన వివాహాది శుభకార్యాలు అత్యంత అట్టహాసంగా జరుపుకుంటున్న ఒరవడి ఇటీవల బాగా పెరిగింది. ముఖ్యంగా సినీ తారలు,రాజకీయ నేతలు తమ ఇంటి వేడుకలను కోట్లాది రూపాయలను ఖర్చుచేసి అత్యంత వైభవంగా నిర్వహిస్తూ ఔరా అనేలా చేస్తున్నారు.ఒకరిని మించి మరొకరు పెండ్లి వేడుకలు,నిశ్చితార్థాలు,ముందస్తు పెళ్లివేడుకలు,వివాహానంతర విందులు ఇలా చెప్పుకుంటూపోతే ఏదో ఒకటి తమ దర్పం చూపించుకునే ట్రెండ్ బాగా ముదిరింది. ఇదంతా వ్యక్తిగత వ్యవహారమే కావచ్చు.వారికి ఇష్టం వచ్చిన రీతిలో నిర్వహించుకునే స్వేచ్ఛ ఉంటుంది.దాన్ని కూడా కాదనలేం.కానీ నలుగురికి ఆదర్శంగా ఉండాల్సిన రాజకీయ నేతలు,సినీతారలు శుభకార్యాల పేరిట కోట్లాది రూపాయలను దుబారా చేయడం ఏంటనే ప్రశ్నలు వస్తున్నాయి.ఇటీవల తెలంగాణలో ప్రజాప్రతినిధిగా ఉన్న పెద్దాయన మళ్ళీ పెళ్లి అంటూ చేసిన హడావిడి తెల్సిందే.కోట్లాది రూపాయలను ఖర్చుచేసి చేసుకున్న మళ్లీ పెళ్లితో సమాజానికి ఏం ఉపయోగమే తెలియదు.కోట్లాది రూపాయలను దుబారా చేసిన పెద్దాయన తన విద్యాసంస్థల్లో మాత్రం పేదలకు ఒక్కరూపాయి ఫీజు తగ్గించరు. పైగా ఆ విషయంపై సదరు పెద్దమనిషి శాసనసభలో మాట్లాడుతూ తన మళ్ళీ పెళ్లికి మంత్రి రాలేదని..ఇందుకు తనకు బాధగా ఉందంటూ సదరు పెద్ద మనిషి విలువైన అసెంబ్లీ సమయంలో జోకులు వేయడం చూశాం.ఇటీవల రాజకీయ నాయకులు శుభకార్యాల పేరిట చేస్తున్న హడావిడి పలు విమర్శలకు తావిస్తోంది.కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తూ తమ వైభవాన్ని చూపెట్టే ట్రెండ్‌కి అలవాటుపడటం గమనార్హం. మొదటగా వివాహ కార్డుల పంపిణీ పేరిట ఓ నెల రోజులు హడావిడి చేస్తూ ఆ ప్రముఖుడికి ఆహ్వాన పత్రిక అందజేశాం అంటూ గొప్పలు చెప్పుకుంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు.దేశం మొత్తం ఆహ్వాన పత్రికలను అందించడం దగ్గర నుంచి హల్దీవేడుక,సంగీత్ వేడుక,వివాహానంతర వేడుక అంటూ మూడు నెలలపాటు హడావిడి చేసి తెగ ప్రచారం చేసుకుంటున్నారు.నిత్యం రాజకీయాల్లో ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ కార్యకర్తలను రెచ్చగొడుతుంటారు.తీరా తమ ఇంటి శుభకార్యాల్లో మాత్రం మేము అంతా ఒక్కటే అంటూ కౌగిలింతల్లో మునిగిపోతుండటం విశేషం.అరె గూట్లే రేవంత్ అంటూ రెచ్చిపోయిన మల్లారెడ్డి ఇంటి వేడుకకు రేవంత్ హాజరవుతారు.నవ్వుకుంటూ కౌగిలించుకుంటారు.అరే దొంగ మల్లారెడ్డి అంటూ మల్లారెడ్డి మీద రెచ్చిపోయిన రేవంత్ ఇంటి వేడుకకు మల్లారెడ్డి హాజరవుతారు.నువ్వు దొంగ.. లుచ్ఛావి..వేలకోట్లు సంపాదించినవ్ అంటూ ఒకరికొకరు అసెంబ్లీ సాక్షిగా తిట్లపురాణం చదువుకుని తీరా ఒకరి ఇంటి వేడుకకు మరొకరు నవ్వుకుంటూ హాజరవడం వింత పరిణామమే.కొందరు అనొచ్చు..ఎవరు ఏ పార్టీలో ఉన్నా వేడుకలకు ఒకరి వేడుకలకు మరొకరు హాజరవడం మంచి సాంప్రదాయమే కదా? అని.నిజమే కావచ్చు..కానీ వీరు మాత్రం ఒకరిని ఒకరు బండ బూతులు తిట్టుకుంటూ ఇంటి వేడుకలకు నవ్వుకుంటూ హాజరవుతూ.. కార్యకర్తలు,అనుచరులు మాత్రం ఒకరి మీద ఒకరు ద్వేషం చిమ్ముకోవాలంటారు.ఈ మాట ఎందుకనాల్సి వస్తోందంటే స్థానిక ఎమ్మెల్యేలు తమని కాదని మంత్రులు , ఇతర పార్టీల నేతల వద్దకు తమ కార్యకర్తలు,అనుచరులు వెళ్ళారంటే ఇక అంతే సంగతి. అలా వెళ్ళిన ఫొటోలు బయటపడ్డాయంటే ఇక అలాంటి వారిని దగ్గరకు రానీయడం లేదు.ఉత్తర తెలంగాణలో ఉన్న ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే తను సీఎం నుంచి మిగతా మంత్రుల దగ్గరి వెళ్ళి వారితో దిగిన ఫొటోలతో ప్రచారం చేసుకుంటాడు.మంత్రులు,ప్రముఖుల ఇంటి వేడుకల్లో అంతా తాను చేసినట్లుగా తెగ హడావిడి చేసి తెగ ప్రచారం చేసుకుంటాడు.ఇంతవరకు బాగానే ఉంది.కానీ తమ పార్టీ కార్యకర్తలు, అనుచరులు తమ పార్టీకి చెందిన మంత్రినో లేక ఇతర పార్టీల నేతలనో కల్సిన ఫొటో కన్పించిందంటే అగ్గిమీద గుగ్గిలం అయిపోతాడు.ఆ కార్యకర్తను,నేతను ఇక తన దగ్గరికి రానీయడు.ఈ భయంతో చాలామంది కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రులు తమ ప్రాంతాల్లోకి వచ్చినా ముఖం చాటేస్తున్నారు.ఎందుకంటే సదరు ఎమ్మెల్యేకి తెల్సిందంటే ఇక తమ సంగతి అంతేననే భయంతో.ఇదే పరిస్థితి చాలా నియోజకవర్గాల్లో ఉంది.నేతలు..నేతలు తిట్టుకుంటారు.. కొట్టుకుంటారు..కానీ వేడుకల్లో కల్సి కౌగిలించుకుంటారు.దేశం మొత్తం తిరిగి ఆహ్వాన పత్రికలు అందజేస్తారు.ఎక్కడో ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీకి బద్ధశత్రువైన నేత ఇంట దశ దిన కర్మ ఉంటే తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి హాజరవుతారు.అదే ముఖ్యమంత్రి తెలంగాణలో తమ కార్యకర్త ఇంట వేడుక జరిగితే హాజరుకారు.ఢిల్లీలో బద్ధశత్రువు పార్టీ నేత ఇంట బారసాల జరిగితే ఆ వేడుకకు ముఖ్యమంత్రి హెూదాలో హాజరవుతారు..అదే ముఖ్యమంత్రికి తమ బతుకులు దారుణంగా ఉన్నాయని మమ్మల్ని పట్టించుకోండని ఒంటిపై కిరోసిన్ పోసుకుని దుర్మరణం చెందిన ఉద్యోగి అంత్యక్రియల్లో పాల్గొనే మనస్సురాదు.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో..మరెన్నో..అన్ని పార్టీల నేతలది అదే తీరు.ముఖ్యమంత్రి నుంచి ప్రజాప్రతినిధుల దాకా అదే తోవ.ఆహ్వాన పత్రిక అందితే చాలు.ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ వాహనాల్లో డాబు దర్పం చూపెడుతూ వేడుకలకు హాజరవుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నట్లుగా సామాజిక మాధ్యమాల్లో తెగ ప్రచారం చేసుకుంటున్నారు.అసలు ప్రైవేటు కార్యక్రమాలకు ప్రభుత్వ వాహనాలను వినియోగించవచ్చా? ప్రజాధనం దుర్వినియోగం చేయవచ్చా? అనే సందేహం పలువురిలో ఉంది.ఒక వివాహ వేడుకకు హాజరుకావాలంటే అది ఖచ్చితంగా ప్రైవేటు కార్యక్రమమే.మరి ఈ ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యే సందర్భంలో ప్రభుత్వ వాహనాలు వినియోగించవచ్చా? అనే ప్రశ్నకు సమాధానం వెతకాల్సిందే.ఇదిలా ఉంటే కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్న రాజకీయ, సినీ ప్రముఖులకు ఇంత డబ్బు ఎలా వస్తోందనే ప్రశ్న ఉంది.విందులు,వినోదాల పేరిట కోట్ల




రూపాయలను దుబారా చేస్తున్నారంటే వీరి సంపాదన ఎంత ఉండి ఉంటుంది? ఎన్నికల అఫిడవిట్‌లో మాత్రం మాకు స్వంత కారు కూడా లేదని చూపెడుతూ ఇంటి వేడుకలకు కోట్ల రూపాయలను ఖర్చు చేయడం వెనక ఉన్న మతలబు ఏంటనేది అంతుచిక్కడం లేదు.తాము అన్ని పార్టీల ప్రముఖులతో సంబంధాలను నెరుపుకుంటూ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలు,స్థాని సంస్థల ప్రజాప్రతినిధులు మాత్రం తమని కాదని ఇంకే నేతని కలవొద్దని వారితో సంబంధాలు ఉంచుకోవద్దని బహిరంగంగానే కొందరు ఎమ్మెల్యేలు,ఎంపీలు తమ అక్కసు వెళ్ళగక్కుతున్న వైనం ఉంది.ఇది ఒక్కపార్టీ ప్రజాప్రతినిధులకు సంబంధించిన వ్యవహారం కాదు.అన్ని పార్టీల నేతలది ఇదే తీరు.మేం మేం బయట తిట్టుకుంటాం...లోలోపల కౌగిలించు కుంటాం..కార్యకర్తలు మాత్రం మా కోసమే.. మా జెండాలు మాత్రమే మోయాలి.ఇంకెవరితో ఫొటోలు దిగొద్దు.ఇదే నేడు కొందరు ఎమ్మెల్యేలు,నేతలు అనుసరిస్తున్న రాజకీయం.

....................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**

# రాహుల్ విజ్ఞాన విద్యాలయం విద్యార్థుల ప్రభంజనం



**చర్ల : వాస్తవం:** పదవ తరగతి ఫలితాల్లో రాహుల్ విజ్ఞాన్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన విద్యాలయం ప్రిన్సిపాల్ రాజు వర్మ బుధవారం తెలిపారు. చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు అద్భుతమైన విజయాన్ని సాధించారు. 573 మార్కులతో పి.నిశాంత్ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచాడు.(చర్ల మండల స్థాయిలో ద్వితీయ స్థానం ) 566 మార్కులతో ఎం. మెహ రాజ్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. 558 మార్కులతో పి.సాయి తేజ తృతీ య స్థానంలో నిలిచాడు. మొత్తం 63 మంది విద్యార్థులలో 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగింది. 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 16. 450 నుండి 499 వరకు మార్కులు సాధిం చిన విద్యార్థుల సంఖ్య 18.400 నుండి 449 వరకు మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 23. 350 నుండి 399 వరకు మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 5 ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డి. ఎన్.కుమార్,డాక్టర్ డి.ప్రతిభ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాస్త్రి, ప్రిన్సిపాల్ వర్మరాజు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# చిన్నారుల భద్రతే మా లక్ష్యం: డిపిఓ స్వాతి



**రాజేంద్రనగర్ : వాస్తవం** చిన్నారుల భద్రత సంక్షేమం మా లక్ష్యం అని ఇందులో భాగంగానే అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిపిఓ స్వాతి తెలిపారు. బుధ వారం సర్కిల్ పరిధిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా డిపిఓ స్వాతి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సంతోష, సిబ్బందితో కలిసి హోటళ్ళు, లాడ్జిలలో ప్రత్యేక తనిఖీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ... తనిఖీలలో హోటల్, లాడ్జ సిబ్బంది ఆధార్ కార్డులు వారి వివ రాలను పరిశీలించామన్నారు. బాల కార్మిక వ్యవస్థ, చిన్నారుల అక్రమ రవాణా, బాలలపై వేధింపుల నివారణపై హోటల్ యాజమాన్యాలకు అవగాహన కల్పించామని తెలిపారు. చిన్నారుల రక్షణకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా హోటల్ యాజమాన్యాలు పాటించాలని సూచించారు. తనిఖీలలో ఎక్కడా బాల కార్మికులను గుర్తించలేదని చెప్పారు. బాలలపై ఎలాంటి అకృత్యాలు జరిగినా అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజ్ కుమార్, సీఓ లక్ష్మణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు వరం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్

## చెక్కులు అంద చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**వాస్తవం : చెన్నూర్**

చెన్నూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కోటపల్లి మండలంలోని 31 గ్రామపంచాయతీలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ చేశారు.కోటపల్లి మండల కేంద్రం సర్పంచ్ ఆలూరి సంపత్ చేతుల మీదగా కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు మంత్రి వివేక్ వెంకటస్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆలూరి సంపత్ మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలు వరంగా మారాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల ప్రభుత్వమని అన్నారు. గత ప్రభుత్వాలు మారుమూల మండలం అని పట్టించుకున్న పాపాన పోలేదు అని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు పట్టణాలను తలపిస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గం వెంకటస్వామి ఉన్నారు.

# కవిత పోటీ చేస్తే డిపాజిట్ వస్తుందా?

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**యాదాద్రి, ఏప్రిల్ 29:** టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. కన్న తండ్రికే విలువ ఇవ్వని మనిషి.. ప్రజలకు 'అమ్మ' ఎలా అవుతుందని ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడం పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు.పార్టీ కాదు..పోటీ చేసే దగ్గర కవితకు డిపాజిట్ కూడా దక్కదన్నారు. మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# లద్నూర్‌లో వడదెబ్బకు వ్యక్తి మృతి

**మామిడికాయలు తెంపుతుండగా విషాదం**

**వాస్తవం : మద్దూరు**

మద్దూరు మండలం లద్నూర్ గ్రామానికి చెందిన వేణు శర్మ 65 సం" వడదెబ్బకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.బుధవారం మధ్యాహ్నం గ్రామ శివారులోని బావి దగ్గర మామిడి చెట్టుకు మామిడికాయలు తెంపేందుకు వెళ్లిన వేణు శర్మకు వడ దెబ్బ తగిలింది. దీంతో అక్కడికక్కడే మామిడి చెట్టు కింద కుప్పకూలిపోయాడు. మధ్యాహ్నం సమయంలో కుటుంబ సభ్యులు పలుమార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి బావి వద్దకు వెళ్లి చూశారు. అక్కడ మామిడి చెట్టు కింద వేణు శర్మ పడి ఉండడం గమనించారు.పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.వేణు శర్మ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వేసవి తీవ్రత దృష్ట్యా మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లవద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.



# ముంబైపై సన్‌రైజర్స్ భారీ విజయం

## హెడ్, క్లాసెన్ మెరుపులు, రికెల్టన్ శతకం వృథా

**ముంబై :** సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి దుమ్మురేపింది. సొంతగడ్డలోనే కాదు.. ప్రత్యర్థి జట్లు వారి హోంగ్రౌండ్స్‌లో తమ ఎదుట రికార్డు లక్ష్యాలను నిలిపినా తమకు తిరుగులేదని మళ్లీ నిరూపించింది. ప్రఖ్యాత వాంఖెడే స్టేడియంలో ముంబై నిర్దేశించిన 244 పరుగుల లక్ష్యాన్ని 18.4 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. ట్రావిస్ హెడ్ (30 బంతుల్లో 76, 4 ఫోర్లు, 8 సిక్స్‌లు), హెన్రిచ్ క్లాసెన్ (30 బంతుల్లో 65 నాటౌట్, 7 ఫోర్లు, 4 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (24 బంతుల్లో 45, 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), సలిల్ అరోరా (10 బంతుల్లో 30 నాటౌట్, 2 ఫోర్లు, సిక్స్‌లు) దంచికొట్టారు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై.. రియాన్ రికెల్టన్ (55 బంతుల్లో 123 నాటౌట్, 10 ఫోర్లు, 8 సిక్స్‌లు) అజేయ శతకానికి తోడు విల్ జాక్స్ (22 బంతుల్లో 46, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), కెప్టెన్ హార్దిక్ పాండ్యా (15 బంతుల్లో 31, 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడటంతో 20 ఓవర్లకు 243/5 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ సీజన్‌లో హైదరాబాద్‌కు ఇది ఆరో విజయం కాగా ముంబైకి ఆరో ఓటమి.రికార్డు ఛేదనలో హైదరాబాద్‌కు ఓపెనింగ్ జోడీ 'ట్రావిషేక్' అదిరిపోయే ఆరంభాన్నిస్తే 'కాటేరమ్మ కొడుకు' హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ కుమార్ రెడ్డి, సలిల్ అరోరా మెరుపులతో లక్ష్యాన్ని సన్‌రైజర్స్ మరో 8 బంతులుండగానే పూర్తిచేసింది. ఈ సీజన్‌లో ఫామ్‌లేమితో తంటాలు పడుతున్న హెడ్.. బౌల్ట్ బౌలింగ్‌లో మూడు సిక్సర్లతో టచ్‌లోకి వచ్చాడు. అక్కడ్నుంచి అతడి విధ్వంసం తారాస్థాయికి చేరింది. అవతలి ఎండ్‌లో అభిషేక్ సైతం బాదుడులో హెడ్‌తో పోటీపడటంతో పవర్‌ప్లేలోనే ఎస్ఆర్‌హెచ్ వికెట్లేమీ నష్టపోకుండా 92 రన్స్ చేసింది. 20 బంతుల్లోనే హెడ్ ఈ సీజన్‌లో తొలి హాఫ్ సెంచరీ నమోదుచేశాడు. 8 ఓవర్లకే 126/0గా ఉన్న హైదరాబాద్‌కు 9వ ఓవర్లో ఘజన్‌ఫర్ వరుస షాకులిచ్చి అభిషేక్, ఇషాన్‌ను పెవిలియన్‌కు పంపాడు. తర్వాత హార్దిక్ బౌలింగ్‌లో హెడ్‌ను పెవిలియన్‌కు పంపాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన క్లాసెన్.. నితీశ్ (21) అండతో ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. అశ్వని ఓవర్లో నాలుగు బౌండరీలు బాదిన అతడు.. ఘజన్‌ఫర్ బౌలింగ్‌లో సిక్స్‌తో ఫిఫ్టీ పూర్తైంది. సన్‌రైజర్స్ గెలుపునకు 4 ఓవర్లలో 32 రన్స్ మాత్రమే అవసరమవగా నితీశ్‌ను బౌల్ట్ ఔట్ చేసినా ఆఖర్లో క్లాసెన్ జతగా అరోరా పని పూర్తిచేశాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబైకి కొత్త ఓపెనింగ్ జోడీ జాక్స్, రికెల్టన్ ఆ జట్టుకు అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. పవర్ ప్లేలోనే వికెట్లేమీ నష్టపోకుండా 78 రన్స్ చేసిన ఈ ద్వయం 43 బంతుల్లోనే 93 రన్స్ జోడించింది. బౌలర్లు మారినా వీరి బాదుడులో మార్పు లేకపోవడంతో ముంబై దూకుడుగా ఆడింది. నితీశ్ తన మొదటి ఓవర్లోనే జాక్స్‌ను ఔట్ చేయగా సూర్యకుమార్ (5) సైతం విఫలమయ్యాడు. మరో ఎండ్‌లో 23 బంతుల్లోనే అర్ధశతకం సాధించిన రికెల్టన్ ఆ తర్వాత జోరు పెంచాడు. నమన్ (22), హార్దిక్ అతడికి అండగా నిలిచారు. 44 బంతుల్లో శతకం పూర్తిచేసిన రికెల్టన్ ఆ తర్వాత నెమ్మదించాడు. ఐపీఎల్‌లో అతడికి ఇదే తొలి శతకం. రికెల్టన్ జోరు తగ్గినా మరో ఎండ్‌లో హార్దిక్ మెరుపులు మెరిపించాడు. అయితే అతడు నిష్క్రమించాక ముంబై పరుగుల వేటలో వెనుకబడింది.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**వాస్తవం : మాడుగులపల్లి:**



రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలు ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు గ్రామస్థాయిలో రైతులకు సాగు అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్తంగా వ్యవసాయ పరిశోధన స్థానం కంప సాగర్ ఆధ్వర్యంలో మాడుగుల పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనంలో రైతులకు సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వి.శ్రీధర్ మాట్లాడుతూ మితిమీరిన యూరియా మరియు ఎరువుల వాడకాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను ఎంచుకొని సాగు చేయడం వల్ల అధిక ఆదాయాన్ని పొందాలని సూచించారు ఉద్యాన శాస్త్రవేత్త హిమబిందు మాట్లాడుతూ కూరగాయలు,పండ్ల సాగు, సేంద్రీయ వ్యవసాయం మరియు నీటి ఆదా గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఎంపీడీవో వంశీధర్ మరియు స్థానిక సర్పంచ్ ఆరురి.నరేష్ మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి ఆవలంభించి వైవిధ్యమైన పంటలు సాగుచేయాలనీ వ్యవసాయాదికారు ల,శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ అధిక లాభాలు పొందాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి యం. శివరాం కుమార్ ఉద్యాన అధికారి అనంత రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ ,ఉద్యాన శాఖలు అందిస్తున్న రాయితీల గురించి, వివిధ కార్యక్రమాల గురిం చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు శిరీష,పార్వతి సంతోష, గ్రామ రైతులు మరియు ఎఫ్ పి ఓ సభ్యులు పాల్గొని రైతులకు ఈ అవగాహన కార్యక్ర మం ఎంతగానో ఉపయోగపడిందని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**వాస్తవం : రామగిరి**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్యాల గ్రామంలో సుందిల్ల చంద్రయ్య రాజేశ్వరి కుమార్తె వివాహానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సుందిల్ల రాజు, బాసినేని సత్యనారాయణ, రౌతు రమేష్ ఏలుకటూరి అరవింద్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో**

# వాహనాల వేలంపాట

**వాస్తవం - ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం రోజున స్వాధీనం చేసుకున్న వాహనాల వేలంపాట నిర్వహించారు. వివిధ తనిఖీలలో కాయిదాలు లేకుండా నడిపిన వాహనాలు, అలాగే నాటు సారా (గుడుంబా) రవాణాలో పట్టుబడిన వాహనాలను ఈ వేలంలో ఉంచారు.ఈ వేలంపాట ద్వారా ప్రభుత్వానికి మొత్తం రూ.1,64,000 ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. మొత్తం 11 వాహనాలు వేలంలో విక్రయించబడ్డాయి. అందులో టీవీఎస్ రెండుఎక్సెల్. వాహనాలు రూ.74,000కు, ఇతర హీరో హోండా బైకులు 4 గు. రూ.94,000కు వేలంలో దక్కించుకున్నట్లు వెల్లడించారు.మిగిలిన నాలుగు వాహనాలకు తిరిగి త్వరలోనే మరోసారి వేలంపాట నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.